దైవ చింతనతో మానసిక ప్రశాంతత

• మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్



పూజల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

చందంపేట, ఫిబ్రవరి 18 : దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. మండలంలోని గాగిళ్లాపురంలో ఆదివారం జరిగిన మహాగణపతి నవగ్రహ, కనకదుర్గ, ధ్వజ స్తంభ ప్రతిష్ఠ మహోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని పూజలు నిర్వహించారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని కోరారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో సన్మానించారు.

కార్యక్రమంలో రైతు బంధు సమితి మాజీ అధ్యక్షుడు బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, కేతావత్ శంకర్‌నాయక్, మాధవరం జనార్దన్ రావు, రాఘవాచారి, మాజీ సర్పంచ్ గంగిడి కొండల్‌రెడ్డి, వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ, తులసిరాం, వడ్త్య బాలు, మహేశ్, రామకృష్ణ, బిజిలి సుధాకర్ పాల్గొన్నారు.

గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ భారీ విరాళం

ఆలయ కమిటీ నిర్వాహకులకు చెక్కును అందజేస్తున్న గుత్తా అమిత్‌రెడ్డి

నల్లగొండ/ చిట్యాల, ఫిబ్రవరి 18: జిల్లా కేంద్రంలోని పాతబస్తీలో అభయాంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ నాయకుడు గుత్తా అమిత్ రెడ్డి భారీ విరాళాన్ని అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు ఆదివారం ఆయనను క్యాంప్ కార్యాలయంలో కలవడంతో వారికి రూ. 11 లక్షల విరాళాన్ని అందజేశారు.

ఈ సందర్భంగా అమిత్ రెడ్డిని కమిటీ సభ్యులు అభినందించి సన్మానించారు. కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యాయ దయాకర్, ఆలయ కమిటీ బాధ్యులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే భగత్ కుమార్ పరామర్శ

త్రిపురారంలో జానయ్యను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే భగత్ కుమార్

త్రిపురారం, ఫిబ్రవరి 18 : నిడమనూరు మార్కెట్ కమిటీ మాజీ వైర్మన్, బీఆర్ఎస్ నాయకుడు కామర్ల జానయ్య ఇటీవల తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ ఆదివారం జానయ్య ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి తదితరులున్నారు.



పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

చిట్యాల, ఫిబ్రవరి 18 : మండలంలోని వెలిమినేడు జడ్పీహెచ్ఎస్ 1992-93 ఎస్ఎస్సీ బ్యాచ్ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఒకరినొకరు ఆత్మీయ పలకరింపులు జరుపుకున్న అనంతరం చిన్న నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఇటీవల చనిపోయిన చిన్ననాటి మిత్రుడు మేడి యాదయ్య కుటుంబ సభ్యులకు రూ. 50వేల ఆర్థిక సాయం అందజేశారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు కుమార స్వామి, అమరేందర్‌రెడ్డి, బ్రహ్మచారికి సన్మానం చేశారు. కార్యక్రమంలో కావలి శ్రీనివాసు, గోలి మల్లేశ్, అంతటి శ్రీను, రాంబాబు, సాయికుమార్, భాస్కర్, వెంకటేశ్, ఎల్లయ్య, శేఖర్, సునీత, నిర్మల, పద్మ, సులోచన పాల్గొన్నారు.

నిజాయితీ చాటుకున్న ఉపాధ్యాయుడు

• దొరికిన డబ్బులు పోలీస్ స్టేషన్‌లో అప్పగింత

అశోక్‌ను సన్మానిస్తున్న ఎస్ఐ సతీశ్

హాలియా, ఫిబ్రవరి 18 : తిరుమలగిరి సాగర్ మండలం రంగుండ్ల గ్రామానికి చెందిన బొడ్డు గీత వ్యక్తిగత పని మీద ఈ నెల 17న హాలియాకు వచ్చింది. ఆమె ఇంటి వద్ద నుంచి వెంట తెచ్చుకున్న రూ.33 వేలు రోడ్డుపై పడిపోయాయి. దాంతో అవి దొరికిన రేపాల అశోక్ (ప్రభుత్వ ఉపాధ్యాయుడు) పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు. విచారణ చేపట్టిన ఎస్ఐ బాధిత మహిళకు సదరు డబ్బులు ఆదివారం అప్పగించారు. అశోక్ నిజాయితీని మెచ్చిన ఎస్ఐ సతీశ్‌రెడ్డి అశోక్‌ను పోలిస్ స్టేషన్‌లో శాలువాతో సన్మానించారు. కానిస్టేబుల్ శ్రవణ్ ఉన్నారు.

నెల్లిబండలో బొడ్రాయి ప్రతిష్ఠాపనోత్సవాలు

• పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వీరేశం

నకిరేకల్ : నెల్లిబండలో బొడ్రాయి చుట్టూ బోనాలతో ప్రదక్షిణలు చేస్తున్న మహిళలు, పూజలు చేస్తున్న భక్తులు

నకిరేకల్, ఫిబ్రవరి 18 : గ్రామ దేవతల ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తానని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మండలంలోని నెల్లిబండలో బొడ్రాయి, ముత్యాలమ్మ, కోట మైసమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం బొడ్రాయి వద్ద గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు తెల్లవారు జాము నుంచి విగ్రహ ప్రతిష్ఠాపన అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామ మహిళలు బొడ్రాయి చుట్టూ బోనాలతో ప్రదక్షిణలు చేసి ముత్యాలమ్మ దేవతకు బోనం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలపై అమ్మవార్ల ఆశీస్సులు ఉండాలని ఆకాక్షించారు. కార్యక్రమాలలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, చామల శ్రీనివాస్, మర్రి వెంకటయ్య, దైద రవీందర్, దాతలు యానాల మధుసూదన్‌రెడ్డి, కృష్ణారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు కందాల ప్రమీల, ఏర్పుల తాజేశ్వర్, వంటెపాక వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

'ఛలో సెక్రటేరియట్‌ను జయప్రదం చేయాలి'

నిడమనూరు, ఫిబ్రవరి 18 : ఈ నెల 20న ధూప, దీప, నైవేద్య అర్చకుల సమస్యల పరిష్కారానికి తలపెట్టిన చలో సెక్రటేరియట్‌ను జయప్రదం చేయాలని ధూప దీప నైవేద్య అర్చక సంఘం జిల్లా అధ్యక్షుడు పగిడిమర్రి ప్రసాదశర్మ, గౌరవాధ్యక్షుడు లక్ష్మీనర్సయ్య శర్మ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ధూప, దీప, నైవేద్య పథకం అమలులో ఎదురవుతున్న సమస్యల పరిష్కారానికి అర్చక సంఘం అధ్యక్షుడు దౌలతాబాదు వాసుదేవ శర్మ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను కలిసి వినతి పత్రం సమర్పించనున్నట్లు తెలిపారు. అర్చకులకు కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న ఏడు నెలల వేతనాలను చెల్లించాలని కోరారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రామడుగు వెంకటరామ శర్మ, కోశాధికారి రామడుగు రామమూర్తి, నూతి సత్యనారాయణ శాస్త్రి తదితరులున్నారు.

పురుగుల మందు తాగి యువకుడు ఆత్మహత్య

కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 18 : ఆర్థిక ఇబ్బందులతో పురుగుల మందు తాగి యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్ఐ రాంమూర్తి తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని జానిగానితండాకు చెందిన రమావత్ అశోక్ నాయక్(23) వ్యవసాయం తోపాటు సెంట్రింగ్ పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. కొంతకాలంగా పనులు లేకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాడు. ఈ విషయంపై శనివారం రాత్రి తండ్రి కోట్యానాయక్‌తో కూడా మాట్లాడాడు. జీవితంపై విరక్తి చెంది ఇంట్లో పురుగుల మందు తాగడంతో తల్లిదండ్రులు గమనించి స్థానికులకు తెలుపడంతో వెంటనే 108లో దేవరకొండలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో వైద్యుల సూచన మేరకు చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలోనే అశోక్ మృతి చెందాడు. మృతునికి తొమ్మిది నెలల క్రితమే తిరుమలగిరిసాగర్ మండలంలోని రంగుండ్ల గ్రామానికి చెందిన మౌనికతో వివాహమైంది. 15 రోజుల క్రితమే మౌనికకు తల్లిగారి ఇంటివద్ద వదిలిపెట్టినట్లు మౌనిక తెలిపింది. మృతుడి భార్య మౌనిక ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాంమూర్తి తెలిపారు.

ఎమ్మెల్యే నివాళి

జానిగానితండా గ్రామానికి చెందిన అశోక్ మృతదేహానికి ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట దేవరకొండ మున్సిపల్ చైర్మన్ ఆల్లంపల్లి నర్సింహ, పీఏసీఎస్ చైర్మన్ జాలా నర్సింహారెడ్డి, పీసీసీ మాజీ అధికార ప్రతినిధి ఎంఏ సిరాజ్‌ఖాన్, వేమన్‌రెడ్డి, వెంకటయ్య గౌడ్, పార్వతీచందు నాయక్, కిన్నెర హరికృష్ణ, మహాలక్ష్మయ్య, తదితరులున్నారు.

మందులు పంపిణీచేస్తున్న డాక్టర్లు రాజు,చక్రవర్తి జేవీవీ సభ్యులు

జేవీవీ ఆధ్వర్యంలో వైద్యశిబిరం

మిర్యాలగూడటౌన్,ఫిబ్రవరి18 : జనవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో పట్టణంలోని హౌసింగ్‌బోర్డ్‌లో గల నవజ్యోతి పాఠశాలలో ఆదివారం ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. శిబిరంలో న్యూరోఫిజిషియన్ డాక్టర్ గోపాలం, శివన్నారాయణ, కోమలి ఆధ్వర్యంలో 280 మంది రోగులకు వైద్య సేవలను అందించారు. ఈసందర్భంగా వేదిక ప్రతినిధులు రమణారెడ్డి,అమరయ్య మాట్లాడుతూ వైద్య శిబిరాలను పట్టణ పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జూన్ 1న మళ్లీ వైద్యశిబిరాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం రోగులకు డాక్టర్‌రాజు,చక్రవర్తి ఉచితంగా మందులను అందజేశారు. వలంటీర్లుగా బివిరంగారెడ్డి, అక్కయ్యబాబు, నక్క శ్రీనివాస్, శోభ, వేదశ్రీ, వెంకటేశ్వర్లు,కృష్ణారావు, వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు.

పీహెచ్‌సీ సబ్ సెంటర్ నిర్మాణానికి భూమి పూజ



పీహెచ్‌సీ సబ్ సెంటర్ నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఎంపీపీ, జడ్పీటీసీలు

త్రిపురారం, ఫిబ్రవరి 18: మండలంలోని పెద్దదేవులపల్లి గ్రామంలో రూ.20లక్షలతో నిర్మించనున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సబ్ సెంటర్ నిర్మాణానికి ఎంపీపీ అనుముల పాండమ్మా శ్రీనివాస్‌రెడ్డి, జడ్పీటీసీ భారతి భాస్కర్‌నాయక్ ఆదివారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు రానున్న వేసవిలో నీటి కొరత కారణంగా ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉన్నందున ముందుగానే నీటి కొరత రాకుండా చూడాలన్నారు. ప్రభుత్వం ప్రజలకు అన్ని రకాల వైద్య సదుపాయాలు అందించడానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతోపాటు సబ్ సెంటర్లు ఏర్పాటు చేయడం ఆనంద దాయకమన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బహునూతల నరేందర్, ముడిమల్ల బుచ్చిరెడ్డి, బిట్టు రవి, గుండెబోయిన కోటేశ్‌యాదవ్, ఎంపీటీసీ అంబటి రాము, వైస్ ఎంపీపీ మట్టయ్య, ఆశ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

20న భూ సదస్సును జయప్రదం చేయాలి

• వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాగయ్య

మాట్లాడుతున్న నాగయ్య

నల్లగొండ, ఫిబ్రవరి 18: హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఈనెల 20న నిర్వహించే రాష్ట్ర భూ సదస్సును జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాగయ్య పిలుపునిచ్చారు. ఆదివారం నల్లగొండలోని దొడ్డి కొమురయ్య భవన్‌లో జరిగిన ఆ సంఘం జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు. భూమిలేని పేదలకు 250 గజాలు ఇంటి స్థలం ఇచ్చి ఇల్లు కట్టించాలన్నారు. సంఘం జిల్లా అధ్యక్షులు బొజ్జ చిన్నవెంకులు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నారీ ఐలయ్య, నాయకులు దండంపల్లి సరోజ, కంబాలపల్లి ఆనంద్, ఉడుగుండ్ల రాములు పాల్గొన్నారు.

ఎన్ఏఎల్ఓజీఎస్ కార్యవర్గం ఎన్నిక

నకిరేకల్ : ఎన్ఏఎల్ఓజీఎస్ కార్యవర్గాన్ని సన్మానిస్తున్న టీసీఓజీ సెక్రటరీ జమునాదేవి,నర్సింహారెడ్డి

నకిరేకల్, ఫిబ్రవరి 18 : నల్లగొండ ఒబ్‌స్టెట్రియన్ గైనకాలజిస్ట్ సొసైటీ(ఎన్ఏఎల్ఓజీఎస్) కార్యవర్గ సమావేశం పట్టణంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్ ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశంలో సొసైటీ కార్యవర్గాన్ని టీసీఓటీ సెక్రటరీ డాక్టర్ గుడిదేవుని జమునాదేవి, పీఏఎస్‌టీ ప్రెసిడెంట్ ఎ. నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సొసైటీ అధ్యక్షుడిగా ప్రముఖ స్త్రీ వైద్య నిపుణురాలు డాక్టర్ రాపోలు మంజుల, కార్యదర్శిగా డాక్టర్ రాజేశ్వరి ప్రవీణ్, కోశాధికారిగా డాక్టర్ కె. అరుణాజ్యోతి, ఉపాధ్యక్షులు కె. వసంతకుమారి, వి. విజయలక్ష్మి, ఎస్.సరిత, ఇమ్మిడియేట్ పీఏఎస్‌టీ ప్రెసిడెంట్ కె. సుచరిత, పీఏఎస్‌టీ అధ్యక్షులుగా కె. వసుంధర కామినేని, కర్రి జీవన జ్యోతి, గౌరవ కార్యదర్శి కడిమి గౌరిశ్రీ, సహా కార్యదర్శులు బండి లీలావతి, బదరల మాధవి, డి. శ్రీదేవిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

25 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

పట్టుబడిన రేషన్‌బియ్యంతో డీటీసీఎస్‌లు

చందంపేట, ఫిబ్రవరి 18: మండలంలో గుంటిపల్లి స్టేజి వద్ద 25 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని జిల్లా ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు పట్టుకున్నారు. డీటీసీఎస్ హన్మంతు శ్రీనివాస్‌గౌడ్ తెలిపిన ప్రకారం.. రేషన్ అక్రమంగా బియ్యం తరలిస్తున్నారన్న సమాచారం మేరకు ఆదివారం తెల్లవారుజామున గుంటిపల్లి గ్రామ శివారులో తనిఖీ చేయగా బోలెరాలో తరలిస్తున్న 25 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని గుర్తించి వాహనాన్ని పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తే సెల్. 9848849126కు సమాచారం ఇవ్వాలని కోరారు. తనిఖీల్లో దేవరకొండ, మిర్యాలగూడ, నల్లగొండ, పెద్దవూర, నాంపల్లి డీటీసీఎస్‌లు హన్మంతు శ్రీనివాస్‌గౌడ్, ఎండీ.జావేద్, లింగస్వామి, ఎండీ. ముక్తార్, హబీబ్ పాల్గొన్నారు.

అంతర్రాష్ట్ర దొంగ అరెస్టు

పెద్దఅడిశర్లపల్లి ఫిబ్రవరి 18: మండలంలోని రంగారెడ్డిగూడెం స్టేజీవద్ద గత నెల రోజులక్రితం గజ్జల సుధాకర్‌రెడ్డి ఇంట్లో దొంగతనానికి పాల్పడిన దొంగను గుడిపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. ఎస్ఐ నర్సింహులు తెలిపిన వివరాల ప్రకారం.. నర్సారావు పేటకు చెందిన కత్తి రవికుమార్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ పలు దొంగతనాలు పాల్పడ్డాడని, గత డిసెంబర్ లో జైలు నుంచి విడుదలయ్యాడు. గత నెల 19న సుధాకర్‌రెడ్డి ఇంట్లో జొరబడి బంగారు వస్తువులు, సెల్‌ఫోన్, నగదు ఎత్తుకెళ్లాడు.

ఈక్రమంలో ఆదివారం రంగారెడ్డిగూడెం స్టేజీవద్ద పెట్రోలింగ్ చేస్తుండగా పోలీసులను చూసి పారిపోయే ప్రయత్నం చేస్తుండగా పట్టుకుని విచారణ చేయగా పెద్దవూరలో బైక్ దొగిలించడంతో పాటు పలు దొంగతనాలకు పాల్పడినట్లు ఒప్పుకున్నాడు. కేసును చేధించిన ఎస్ఐ నర్సింహులు తోపాటు సీఐ ధనుంజయ్, ఐడీ పార్టీ సిబ్బంది హేము, భాస్కర్, కొండల్‌ను డీఎస్పీ గిరిబాబు అభినందించారు.

వివరాలను వెల్లడిస్తున్న ఎస్ఐ నర్సింహులు

వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు పరిపూర్ణం

బాలాజీనగర్ వేంకటేశ్వరాలయంలో పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బాలూనాయక్

పెద్దఅడిశర్లపల్లి ఫిబ్రవరి 18 : మండలంలోని బాలాజీనగర్ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ఆదివారం నాటితో ముగిశాయి. శనివారం రాత్రి పెద్ద పూజతో పాటు ఆదివారం ముత్యాలముగ్గు ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా దేవరకొండ ఎమ్మెల్యే బాలూనాయక్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు.కార్యక్రమంలో పీఏసీఎస్ వైర్మన్ జాల నర్సింహారెడ్డి, సిరాజ్‌ఖాన్,ఏవీ రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి,శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, నర్సింహ , శ్రీరామ్ పాల్గొన్నారు.

ప్రతిభ పరీక్షలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

నల్లగొండలో ప్రశ్న పత్రాలను విడుదల చేస్తున్న డీఎస్పీ శివరాంరెడ్డి

• డీఎస్పీ శివరాం రెడ్డి

నల్లగొండ, ఫిబ్రవరి 18: పదో తరగతి పబ్లిక్ పరీక్షల కంటే ముందు నిర్వహించే ప్రతిభ పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి పిలుపునిచ్చారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు నిర్వహించిన టాలెంట్ టెస్ట్‌లకు సంబంధించిన ప్రశ్న పత్రాలను స్థానిక ప్రైవేటు పాఠశాలల్లో ఆదివారం ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. విద్యార్థులందరూ ఈ పోటీ ప్రపంచంలో నిలబడాలంటే కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలన్నారు.ఈ పరీక్షలకు సుమారు 6000 మంది విద్యార్థులు పాల్గొన్నారు. పరీక్షల్లో మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించి మంచి పారితోషికాలు అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో సాగర్ డివి జన్ అధ్యక్ష కార్యదర్శులు నల్లబెట్టి జగదీశ్, కోరెరమేశ్, సాయి, దోసపాటి నబీన్, కడారి నాగరాజు తదితరులున్నారు.

• కొండమల్లేపల్లి : మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కృష్ణవేణి పాఠశాలలో పదో తరగతి చదువుతున్న 350 మంది విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం డివిజన్ కార్యదర్శి బుడగవెంటేశ్, మండల నాయకులు స్పందన, అంజలి, అంకిత, రాము పాల్గొన్నారు.

• హాలియా : హాలియా జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆదివారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ప్రశ్న పత్రాన్ని ఎస్ఐ సశేరెడ్డి విడుదల చేశారు. కార్యక్రమంలో సాగర్ డివి జన్ అధ్యక్ష కార్యదర్శులు నల్లబెట్టి జగదీశ్, కోరెరమేశ్, సాయి, దోసపాటి నబీన్, కడారి నాగరాజు తదితరులున్నారు.

'గురుకుల విద్యార్థినుల ఆత్మహత్యలపై విచారణ చేపట్టాలి'

నల్లగొండ, ఫిబ్రవరి 18: యాదాద్రి భువనగిరి, సూర్యాపేట జిల్లాల్లోని గురుకులాల్లో విద్యార్థినులపై ఆత్మహత్యలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకట్ స్వామి ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. భువనగిరిలోని గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులు ఇటీవల ఇద్దరు, సూర్యాపేట మండలం ఇమాంపేటలోని గురుకుల విద్యాలయాల్లో ప్రస్తుతం ఇద్దరు చొప్పున వరుసగా ఆత్మహత్యలు చేసుకోవడం తీవ్రమైన ఆందోళన కలిగిస్తుందన్నారు. ఆయా గురుకులాల్లోని అధికారులు, వార్డెన్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని లేకపోతే ఇ బ్బందికరమైన ఆత్మహత్యలు భవిష్యత్తులో పెరిగేదానికి అవకాశం ఉందన్నారు. రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖల ప్రిన్సిపల్ సెక్రటరీలు, కమిషనర్లు ప్రత్యేక సమీక్ష నిర్వహించి జాగ్రత్తలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

నేటి నుంచి మారేపల్లి వేంకటేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు

హాలియా, ఫిబ్రవరి 18: మారేపల్లి వేంకటేశ్వర స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు సోమవారం నుంచి 10 రోజుల పాటు ఈ నెల 28 వరకు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ మట్టపల్లి వెంకన్న ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆలయంలో పోస్టర్‌ను విడుదల చేశారు. ఆలయత బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈ నెల 25న తిరు కళ్యాణం, 26న రథోత్సవం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ మహేందర్ కుమార్, పరిశీలకులు ఈసం రమేశ్, ఈఓ అంబటినాగిరెడ్డి పాల్గొన్నారు

ఎంపీపీకి పరీక్ష చేస్తున్న వైద్యులు

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

కట్టంగూర్, ఫిబ్రవరి 18 : గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ జెల్లా ముత్తి లింగయ్య అన్నారు. నల్లగొండ ఐకాన్ ఆధ్వర్యంలో ఆదివారం కట్టంగూర్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా శిబిరంలో400 మందికి వైద్యులు శాంక కోడే, రవి శంకర్ కన్నా, శశీంద్ర, సాయి మౌనిక, సాయి లావణ్య, రాజేంద్రప్రసాద్ పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సుంకరబోయిన నర్సింహ, శేఖర్ పాల్గొన్నారు.

రేపు బర్మాస్వామి దేవాలయంలో పూజలు

నేరేడుగొమ్ము(చందంపేట), ఫిబ్రవరి 18: నేరేడుగొమ్ము మండలం బుగ్గతండా, కాచరాజుపల్లి గ్రామ సమీపంలో ఉన్న కృష్ణా వెనుక జలాల వద్ద కొలువుదీరిన వేంకటేశ్వర బర్మాస్వామి ఆలయంలో ఈనెల 20న ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు బావోజి వాంకుణావత్ బిక్కునాయక్ తెలిపారు. ఆదివారం బిచ్చ బావోజి మఠం వద్ద ఆలయంలో పలు విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాఘమాసంలో బర్మాస్వామి పూజలు ఎంతో వైభవంగా నిర్వహిస్తామని అన్నారు. భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లును ఆలయ కమిటీ సభ్యులు చేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ధాపూర్యానాయక్, బిక్యనాయక్, పాపానాయక్, శ్రీనివాస్, రమేశ్, నాగునాయక్, చక్రునాయక్ పాల్గొన్నారు.

రేపు మహిషాసురమర్ధిని అమ్మవారి ప్రథమ వార్షికోత్సవం

అడవిదేవులపల్లి, ఫిబ్రవరి 18: ఈనెల 20 నుంచి 22 వరకు ముత్యాలమ్మ, అంకాలమ్మ సమేత అడవిదేవులపల్లి గ్రామ దేవత అయిన మహిషాసురమర్ధిని (కనకదుర్గ) అమ్మవారి ఆలయ ప్రథమ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆలయ అర్చకులు వెల్లటూరి జగన్మోహన్‌శర్మ, వెల్లటూరి రామ్మోహన్‌శర్మ ఆధ్వర్యంలో మంగళ,బుధ,గురువారాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నందున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించి అమ్మవ